

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 347 | హైదరాబాద్ | బుధవారం | 04-06-2025 | పేజీలు: 08


## 18 ఏళ్ల నిరీక్షణకు తెర..

## ఐపీఎల్ 2025 విజేతగా ఆర్సీబి..!

ఐపీఎల్ 2025 విజేతగా ఆర్సీబీ..

ఫైనల్ లో పంజాబ్ కింగ్స్ పై ఆర్సీబీ పరుగులతో విజయం.

మొదటిసారి ఛాంపియన్ గా నిలిచిన ఆర్సీబీ



7



## జీబీ లింక్‌తో తెలంగాణ జల హక్కులకు

# తీరని ముప్పు

గోదావరి జలాల మళ్లింపునకు భారీ స్కెచ్

నిబంధనలకు విరుద్ధంగా 81 వేల కోట్లతో ప్రాజెక్టు

కేంద్ర ఆర్థిక శాఖకు ప్రత్యేకంగా ప్రజెంటేషన్

ఆర్థికసాయం అందించాలని ఇప్పటికే వినతి

సానుకూలంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలు

**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

పోలవరంబనకచర్ల (జీబీ) లింక్ ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం దూకుడు పెంచింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం అందించాలని కేంద్రానికి విన్నవించిన ఏపీ.. తాజాగా మరోసారి పూర్తి వివరాలను కేంద్రానికి నివేదించింది. పోలవరం నుంచి బనకచర్లకు రోజూ 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల వరద జలాలను తరలించేందుకు రూ.81 వేల కోట్లతో జీబీ లింక్ ప్రాజెక్టును చేపట్టేందుకు ఏపీ సిద్ధమైన

...మిగితా3లో

## రౌండ్ ది క్లాక్ ఎమర్జెన్సీ

# టీమ్ లుండాలి

- వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్లపై పురోగతి ఏమిటీ?
- విపత్తుల నివారణకు కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షించాలి
- వర్షా కాల సన్నద్ధతపై సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైనందున అన్ని శాఖల అధికారులు వాతావరణ శాఖ ఇచ్చే అలర్ట్ లతో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఎమర్జెన్సీ టీమ్ లు రౌండ్ ది క్లాక్ అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై అధికారుల సీఎం రేవంత్ మంగళవారం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్లపై పురోగతిపై జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ లో వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపులతో బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. వాతావరణ శాఖ సూచనలను అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి ఎప్పటికపుడు నిరంతర పర్యవేక్షణ జరిగేలా సెంట్రల్ కమాండ్ కంట్రోల్

...మిగితా2లో



2



# వాన కష్టాలు తప్పవా?

## గట్టిగా వాన పడితే ఆగమాగమే

మాన్సూన్ సహాయక చర్యల టెండర్లు రద్దు?

ఇంకా సిద్ధం కానీ మాన్సూన్ టీమ్ లు

ఇంకా పూర్తి కాని నాలా పూడికతీత పనులు

వరుసగా ఐఎండీ రెయిన్ అలర్ట్స్

మరో మూడు రోజుల వర్షసూచన

భయం గుప్పిట్లో లోతట్టు ప్రాంతాలు



2

## దళితుల పేరిట

# లూటీ..

అంబేద్కర్ పేరుతో అక్రమాలు

ఆర్ఎస్పీ వల్ల బాబా సాహెబ్ నేమ్ డ్యామేజ్

కార్యదర్శిగా ఉన్నప్పుడు గురుకులాల్లో అక్రమాలు

యూనిఫామ్, దుపట్లను కూడా వదల్లేదు

దళిత పిల్లల సంక్షేమ పథకాలు పక్కదారి

మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి



2

# నేతన్నకు భరోసా

- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
- బడ్జెట్‌లో రూ.48 కోట్ల కేటాయింపు
- ఏటా రెండు విడుతలుగా వేతన ప్రోత్సాహం
- 40వేల మంది చేనేత,అనుబంధ కార్మికులకు లబ్ధి
- చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్

TELANGANA
HANDLOOMS & TEXTILES
TELANGANA AUTHENTIC WEAVES

2

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కొనసాగుతున్న ఇందిరమ్మ పాలన

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

ఆర్థిక కష్టాల మధ్య సంక్షేమ పథకాల అమలు

పాత ప్రభుత్వ అప్పుల భారంతోనూ సంక్షేమంపై ఫోకస్ : పొంగులేటి



2

## బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో

# మేం ఒప్పుకోం

బనకచర్ల ప్రాజెక్ట్‌పై సరైన సమయంలో స్పందిస్తాం

ఇప్పటికే బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఫిర్యాదు చేశాం

త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం. మంత్రి ఉత్తమ్



2

# బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో మేం ఒప్పుకోం

- బనకచర్ల ప్రాజెక్ట్‌పై సరైన సమయంలో స్పందిస్తాం
- ఇప్పటికే బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో మేం ఒప్పుకోం
- త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం. -మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ నిరసన కొనసాగుతోంది. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మరోసారి తమ స్పష్టమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. “బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఇప్పటివరకు కావాల్సిన అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చేయాల్సినవి ఉంటే... అవి కూడా చేస్తాం. ఈ విషయంలో తాము ఏమాత్రం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు” అని మంత్రి స్పష్టం చేశారు. ఇక రెండు రోజుల్లో ప్రాజెక్టుపై మరింత స్పష్టత వచ్చేలా అన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే బనకచర్లపై తమ అభ్యంతరాలను కేంద్ర మంత్రులు, ముఖ్యంగా సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. “ఈ ప్రాజెక్టును మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. త్వరలో కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తాం” అంటూ ఆయన కీలక ప్రకటన చేశారు.

మరోవైపు, బనకచర్ల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం ముందుకు సీరియస్‌గా వెళుతోంది. పోలవరం నుంచి బనకచర్ల వరకు నీటిని తరలించే ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను ఈరోజు కేంద్ర ఆర్థిక శాఖకు అందించనుంది. మొత్తం రూ.81,000 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదిస్తోంది. ప్రాజెక్టు వల్ల రైతులకు, ప్రజలకు కలిగే లాభాలపై కేంద్రం ముందు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. గతంలో ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీలో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించిన



విషయం తెలిసిందే. ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కోరిన పూర్తి వివరాలను ఏపీ నీటిపారుదల, ఆర్థిక శాఖలు సమర్పించనున్నాయి.

# దళితుల పేరిట లూటీ..

- అంబేద్కర్ పేరుతో అక్రమాలు
- ఆర్ఎస్పీ వల్ల బాబా సాహెబ్ నేమ్ డ్యామేజ్
- కార్యదర్శిగా ఉన్నప్పుడు గురుకులాల్లో అక్రమాలు
- యూనిఫామ్, దుపట్లను కూడా వదల్లేదు
- దళిత పిల్లల సంక్షేమ పథకాలు పక్కదారి
- మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి

**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ పేరును డ్యామేజ్ చేస్తున్నారని కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి ఫైర్ అయ్యారు. అంబేద్కర్ పేరు చెప్పి గురుకులాల్లో అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. మంగళవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఐపీఎస్ ఆఫీసర్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దళిత పిల్లల పేర్ల మీద అందాల్సిన సంక్షేమ పథకాలను పక్కదారి మళ్లించారన్నారు. అంబేద్కర్ పేరును వాడుతూ, ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారన్నారు. ఆయన కార్యదర్శిగా ఉన్నప్పుడు రెండు స్కూళ్లు, ఒక కాలేజీలో కోడింగ్ శిక్షణ పేరుతో ఏడాదికి రూ 4.5 కోట్లు ఖర్చు చేశారన్నారు. కానీ, ఒక్క పాఠశాలలో మాత్రమే ఇచ్చినట్లు కాగ్ నివేదికలో ఉన్నదన్నారు. బిల్లులు మాత్రం మూడు సంస్థల్లో ఇచ్చినట్లు క్లెయిమ్ చేశారన్నారు. 240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే ఏడాదికి రూ.4.5 కోట్లు అవుతాయా? అని ప్రశ్నించారు. టెండర్ ప్రాసెస్ ఫాలో కాలేదన్నారు. ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదన్నారు. ప్రభుత్వం వెంటనే విజిలెన్స్‌ను



రంగంలోకి దించి ఎంక్వైరీ చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇక టాపర్ లైసెన్స్ పేరు మీద ఐఐటీ, జేఈఈ, నీట్ ఆన్‌లైన్ కోర్సుకు రూ.20 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. టెండర్ కానీ, ఆర్థిక శాఖ నుంచి అనుమతులు లేవన్నారు. సమ్మర్ క్యాంప్‌లపై కూడా నిధులు పక్కదారి పట్టించారన్నారు. తమ ప్రభుత్వం 52 లక్షల మందికి రాస్బెరీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వంపై రూపాయి ఆర్థిక భారం లేకుండా కోడింగ్ శిక్షణ ఇస్తున్నామన్నారు.

TELANGANA
HANDLOOMS & TEXTILES
TELANGANA AUTHENTIC WEAVES

# నేతన్నకు భరోసా

- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
- బడ్జెట్‌లో రూ.48 కోట్ల కేటాయింపు
- ఏటా రెండు విడుతలుగా వేతన ప్రోత్సాహం
- 40వేల మంది చేనేత,అనుబంధ కార్మికులకు లబ్ధి
- చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్

**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం నేతలకు భరోసా పథకానికి మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రతి నేత, అనుబంధ కార్మికులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఏటా రెండు విడుతలుగా వేతన ప్రోత్సాహం అందజేయన్నది. ఈ పథకంలో రాష్ట్రంలో 40వేల మంది చేనేత కార్మికులకు లబ్ధిపొందనున్నారు. నేత, అనుబంధ కార్మికులందరికీ నేతన్నకు భరోసా పథకం వర్తిస్తున్నది. రాష్ట్రంలో దాదాపు 40 వేల మంది లబ్ధి పొందనున్నారు. 18 ఏళ్లు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు, ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులుగా పేర్కొంటూ ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత, అనుబంధ కార్మికులకు నేరుగా లబ్దిదారుడి బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా (ఏప్రిల్ సెప్టెంబర్, అక్టోబర్ మార్చి) నేత కార్మికుడికి రూ.9వేలు, అనుబంధ కార్మికుడికి రూ.3వేల జమ చేయడం జరుగుతుంది. మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లైతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత, అనుబంధ కార్మికులకు అందించబడుతుంది. నేతన్న భరోసా పథకానికి బడ్జెట్‌లో రూ.48కోట్లు కేటాయించారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు, అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ.18వేలు, అనుబంధ కార్మికులకు రూ.6వేలు అందించడం జరుగుతుంది. చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేసిన యూనిక్ లోగోను జతచేయనున్నారు. తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలను, నేత కార్మికుడి వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడనుంది.

### 40వేల మందికి లబ్ధి

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

నేత కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రంలో నేత, అనుబంధ కార్మికులందరికీ నేతన్న భరోసా పథకం వర్తింపజేయనున్నాం. రాష్ట్రంలో దాదాపు 40 వేల మంది లబ్ధి పొందుతారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఈ నెల 2న జారీ చేశారు. ఇందుకోసం బడ్జెట్ రూ.48కోట్లు ప్రభుత్వం కేటాయించింది. చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్ ఇవ్వడం జరుగుతుంది. దీంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెరుగడంతోపాటు ఉపాధి మరింత పెరుగుతుంది.

# 5న క్యాబినేట్

- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ రామకృష్ణారావు
- ప్రభుత్వ పథకాలపై చర్చించే ఛాన్స్
- ఉద్యోగుల సమస్యలు, కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై కూడా..



**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

ఈ నెల 5న క్యాబినేట్ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మీటింగ్‌లో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, వానాకాలం పంటలు, భూ భారతి, రైతు భరోసా వంటి అంశాలపై చర్చించే ఛాన్స్ ఉన్నది. ఇక రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న సమస్యలపై పరిష్కారాలపై కూడా క్యాబినేట్‌లో చర్చించనున్నారని సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, డీఏలు ప్రకటన, కాళేశ్వరం కమిషన్ రిపోర్టు, పవర్ రిపోర్టు, విజిలెన్స్ ఎంక్వైరీలు, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ, తదితర అంశాలపై డిస్కస్ చేయనున్నారు.

# వాన కష్టాలు తప్పవా?

- గట్టిగా వాన పడితే ఆగమాగమే
- మాన్సూన్ సహాయక చర్యల టెండర్లు రద్దు?
- ఇంకా సిద్ధం కానీ మాన్సూన్ టీమ్ లు
- ఇంకా పూర్తి కాని నాలా పూడికతీత పనులు
- వరుసగా ఐఎండీ రెయిన్ అలర్ట్స్
- మరో మూడు రోజుల వర్షసూచన
- భయం గుప్పిట్లో లోతట్టు ప్రాంతాలు

**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

ఇప్పటికే వర్షాకాలం మొదలైంది. పలుసార్లు వర్షం దంచి కొట్టింది. మున్ముందు మరింత భారీ వర్షాలున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నా, జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం బేఫికర్ గా ఉన్నారు. వర్షాకాలం సహాయక చర్యల కోసం సుమారు రూ.50 కోట్ల తో ఎమర్జెన్సీ మాన్సూన్ టీమ్ లు, వాహానాలను సమకూర్చేందుకు చేపట్టిన టెండర్ల ప్రక్రియ ఏకపక్షంగా, కొందరు కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేలా ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో సర్కారు జోక్యం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. జీహెచ్ఎంసీ అధికారులు ఇష్టారాజ్యంగా, నిబంధనలకు విరుద్దంగా చేపట్టిన టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలంటూ సర్కారు ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో స్పందించిన కమిషనర్ ఆ టెండర్ల ప్రక్రియను రద్దు చేసి , మళ్లీ ప్రెష్‌గా టెండర్ల ప్రక్రియ చేపట్టాలని ఆదేశించినట్లు తెలిసింది. మరో వైపు రానున్న మూడు రోజుల పాటు హైదరాబాద్ మహానగరంలో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో 159, మరో 155 ఎమర్జెన్సీ టీమ్ లు, స్టాటిక్ లేబర్ టీమ్ లతో పాటు సహాయక చర్యల కోసం 164 వాహానాలను సమకూర్చుకోవాల్సి ఉండగా, టెండర్లు రద్దయి, వర్షకాలం సహాయక చర్యలు చేపట్టే ప్రక్రియ మళ్లీ మొదటికొచ్చినట్టయింది. దీంతో గట్టిగా వాన పడితే మళ్లీ కష్టాలు తప్పవా? అంటూ నగరవాసుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ప్రతి సంవత్సరం ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. అధికారుల అలత్వం, అవినీతి కారణంగా ప్రస్తుతం ఎమర్జెన్సీ టీమ్ లు, వాహనాల్లేకపోవటంతో ఇప్పటికపుడు వర్షం దంచి కొడితే కాంట్రాక్టర్లను బ్రతిమాలి సహాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు, ఇంజనీర్లు సిద్ధమైనట్లు సమాచారం.

**టెండర్ల రద్దుకు అసలు కారణాలు ఇవేనా?**

వర్షాకాలం సహాయక చర్యల పేరిట బల్దియా ఖజనానాకు కన్నం వేయాలన్న కొందరు అధికారులు, ఇంజనీర్ల కుట్ర విఫలమైంది. సహాయక చర్యల కోసం వినియోగించే వాహానాల్లో కేవలం ఇసుజు వాహానాలను మాత్రమే వినియోగించాలన్న నిబంధన పెట్టడం, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సహాయక చర్యల కోసం వినియోగించే వాహానానికి నెలకు రూ. 30 వేలు చొప్పున చెల్లిస్తుండగా, ఈ సారి ఇసుజు వాహానాలను వినియోగించాలని, ఒక్కో వాహానానికి నెలకు రూ.63వేల అద్దెను నిర్ణయించటంతో పాటు నాలుగు నెలల వర్షకాలానికి ఏకంగా ఏడాది పొడువున వాహానాల ఎంగేజ్ చేసేందుకు అధికారులు ఇష్టారాజ్యంగా నిబంధనలను మార్చుతూ దోపిడీకి చేసిన యత్నం బట్టబయలు కావటం, సర్కారు జోక్యం చేసుకోవటమే టెండర్ల రద్దుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. మరో సారి చేపట్టనున్న టెండర్ల ప్రక్రియనైనా పారదర్శకంగా జరుగుతుందా? అన్న అనుమానాలు సైతం లేకపోలేవు.

**పూడికతీత పనుల్లోనూ నిర్లక్ష్యం, అవినీతి**

వర్షాకాలానికి ముందే జీహెచ్ఎంసీ పరిధిలో ప్రవహించే 380 కి.మీ.ల పొడువున్న మేజర్ నాలాలు, మరో 600 కి.మీ.ల పై చిలుకు పొడువున ప్రవహించే చిన్న, మధ్య తరహా నాలాల్లోని పూడిక



తతీత పనులను సకాలంలో పూర్తి చేయటంలోనూ జీహెచ్ఎంసీ విఫలమైంది. కిర్లోస్కర్ కమిటీ సిఫార్సుల ప్రకారం వర్షాకాలానికి ముందే నాలా పూడికతీత పనులను పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటికే వర్షాలు మొదలైనా అధికారులు కేవలం 70 శాతం మాత్రనే నాలా పూడికతీత పనులను చేసట్టినట్లు సమాచారం. ఈ పనుల్లో అడుగడుగునా అధికారుల అలసత్వంతో వ్యవహారిస్తూ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించినా, సకాలంలో నాలాల్లోని పూడికతీత పనులు పూర్తి కాకపోవటంతో ఈ సారి మళ్లీ వరద ముప్పు తప్పేట్టు లేదన్న భాయందోళనలు వ్యక్తమవుతున్నాయి. రూ. 55 కోట్లతో చేపట్టిన 327 నాలా పూడికతీత పనులు మే మాసం చివరి నాటికి పూర్తి కావాల్సి ఉన్నా, ఇప్పటి వరకు పూర్తి చేయకపోవటంతో ఈ పనులపై కమిషనర్, ఇంజనీర్ల చిత్తశుద్ధి ఏ పాటిదో అంఛనా వేసుకోవచ్చు. 70 శాతం పూడికతీత పనులు పూర్తి చేశామని అధికారులు చెప్పుకుంటున్నా, బల్కాపూర్ వంటి మేజర్ నాలాల్లో ఇప్పటి వరకు సుమారు పది నుంచి 15 ఫీట్ల ఎత్తు వరకు పూడికతో దర్శనమిస్తుంది. ఇంకా వందలాది కిలోమీటర్ల పొడువున నాలాల్లో, వరద నీటి కాలువల్లో పూడిక పేరుకుపోయి ఉండటం కన్పిస్తుంది. ఇంజనీర్లు, కాంట్రాక్టర్లకు కుమ్మక్కై చేయని పనులకు కూడా బిల్లులు క్లెయిమ్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గంట వ్యవధిలోనే రెండు సెంటీ మీటర్ల వర్షం పడితే మాత్రమే తట్టుకోగలిగే సామర్థ్య మున్న వరద నీటి కాలువల వ్యసస్థలున్న నగరంలో వర్షం దంచి కొడితే ,తట్టుకోక పొంగి ప్రవహించనున్నాయి. నాలాల్లో పూడిక, వ్యర్థాలను తొలగించడంతో పాటు పూడిక, మట్టిని సమీపంలోని డంపింగ్ యార్డుకు తరలించే బాధ్యత కూడా కాంట్రాక్టర్లే చేపట్టాల్సి ఉంటుంది. కాని ఇప్పటి వరకు బల్దియా పరిధిలో మొత్తంగా మూడు లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీసినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే మొత్తం పూడిక 5 లక్షల 42వేల 239 క్యూబిక్ మీటర్లు ఉంటుందని అంచనా వేశారు. ఇప్పటి వరకు అన్ని నాలాల్లో కలిపి మొత్తంగా 70 శాతం పూడిక ను మాత్రమే తొలగించిన జీహెచ్ఎంసీ మరో 30 శాతం పూడిక తొలగించాల్సి ఉంది. మిగిలిపోయిన 30 శాతం పూడిక కూడా తొలగించినట్లు బిల్లులు క్లెయిమ్ చేసేందుకు కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కొనసాగుతున్న ఇందిరమ్మ పాలన

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం
- ఆర్థిక కష్టాల మధ్య సంక్షేమ పథకాల అమలు
- పాత ప్రభుత్వ అప్పుల భారంతోనూ సంక్షేమంపై ఫోకస్ : పొంగులేటి

**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

పశువైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో ఆర్థిక కష్టాలు ఉన్నా అభివృద్ధి పనులు ఆపకుండా, ప్రజలకు సంక్షేమ పథకాలు నిరాటంకంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి ఇప్పటివరకు రూ.6,500 కోట్లు చెల్లిస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని వివరించారు.

ముఖ్యంగా రైతుల విషయంలో ప్రభుత్వం పెద్దపీట వేసిందని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రూ.17,000 కోట్లు రుణమాఫీ చేసిన దానికంటే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 9 నెలల్లోనే రూ.21,000 కోట్లు మాఫీ చేసి 25 లక్షల 65 వేల మంది రైతన్నలకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు. అంతేకాదు, రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందించిన ఘనత కూడా ఇందిరమ్మ ప్రభుత్వదేనన్నారు. రైతు భరోసా పథకాన్ని గత ప్రభుత్వంతో పోలిస్తే మరింత మెరుగైన విధంగా అమలు చేశామన్నారు. త్వరలోనే మళ్లీ రైతులకు రైతు భరోసా అందించనున్నట్లు ప్రకటించారు.

గత ప్రభుత్వం చేసిన మొత్తం రూ.8.19 లక్షల కోట్ల అప్పుల బాధ్యతను తమ ప్రభుత్వం మోస్తూనే, రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల సంక్షేమం అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత కలిగిన పేదవారికి విడతల వారిగా ‘ఇందిరమ్మ ఇళ్లు’ నిర్మించి అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా, ప్రజల మద్దతు లేకుండా రాజకీయంగా హడావుడి చేసే నేతలకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని, ప్రజలే వారిని తిరస్కరిస్తారని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముజ్జుగూడెంలో ఏర్పాటైన పశువైద్యశాల నిర్మాణం, విధులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.




## రౌండ్ ది క్లాక్ ఎమర్జెన్సీ

# టీమ్ లుండాలి

మొదటిపేజీ తరువాయి

నుంచి ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుని, పర్యవేక్షించాలన్నారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని పర్యవేక్షిస్తూ, ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ, హైడ్రా,ట్రాఫిక్, జలమండలి నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి వర్షాలతో ప్రజలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని సీఎం జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ను ప్రత్యేకంగా ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఎలాంటి విపత్తులు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని వివిధ విభాగాల అధికారులకు సీఎం సూచించారు. ముఖ్యంగా నాలా డీసెల్టింగ్ పనులను వేగవంతం చేసి, ఎక్కడా కూడా ముంపు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు, ఇతర అధికారులు పాల్గొన్నారు




WWW.PRAJAKSHETRAM.IN

# జోరుగా హుషారుగా సాగుతున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి జాతర

- వైభవంగా ఎల్లమ్మ తల్లికి గౌడ కులస్థుల బోనాలు
- దశాబ్దాల కల నెరవేరడంతో జోష్ లో గౌడన్నలు

**చిగురుమామిడి జూన్ 03(ప్రజాక్షేత్రం):**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునప్రతిష్ట సందర్భంగా వారంరోజులుగా గ్రామంలో పండుగ వాతావరణం కొనసాగుతుంది. ఎల్లమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ట, పోచమ్మ బోనాలు, ఎల్లమ్మ తల్లి బోనాలు తదితర పూజ కార్యక్రమలను గౌడ కులస్థులు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఎల్లమ్మ బోనాలు,ఘట్టం తీయుట, 4న ఎల్లమ్మ తల్లి కళ్యాణంను శ్రీరామక శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల వేషధారణలతో డప్పు చప్పుళ్లు శివసత్తుల పూనకాల మధ్య ఎల్లమ్మ తల్లికి బోనాలను గౌడ కులస్థులు ఫుల్ జోష్‌లో తీసుకెళ్లారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరను విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటున్నారని గౌడ సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి మల్లేశం గౌడ్, నారగోని శ్రీనివాస్, బుర్ర సదానందం, పైడిపల్లి కుమార్, పైడిపల్లి రాములు, కొమ్మరే లక్ష్మయ్య,జాగిరి కుమార్, పైడిపల్లి వెంకన్న, తోడేటి శ్రీనివాస్, పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, మార్క రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులు

- భూభారతితో గడువులోగా సమస్యలకు పరిష్కారం
- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**షాబాద్ జూన్ 03 (ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పథకంలో భాగంగా మంగళవారం రెవెన్యూ సదస్సుల సందర్భంగా షాబాద్ మండలంలోని పోలారం, బొబ్బిలిగామ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు స్థానిక తహశిల్దార్ ఎండి అన్వర్, నాయబ్ తహశిల్దార్ మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భూముల సవరణ, సర్వేనెంబర్,విస్తీర్ణం మొదలైన వ్యవసాయ భూముల సమస్యలను ఎదుర్కొంటున్న పట్టాదారులు, భూయజమానుల సమస్యలను పరిష్కరించడానికే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు అశోక్,మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి,రవీందర్ నాయక్, మహేందర్ గౌడ్, బోకుల లింగం, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, కిషోర్ నాయక్, శేఖర్, సుభాష్ రెడ్డి, రఫిక్, మల్లేష్, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, నారాయణ రెడ్డి, సూర్య, దయాకర్, అంజయ్య, గౌరీశ్వర్, మాధవ రెడ్డి ఆయా గ్రామ రైతులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# రాయికల్ తహసిల్దార్ ఆఫీసులో ఎసిబి దాడులు

**జగిత్యాల జిల్లా జూన్ 03(ప్రజాక్షేత్రం):**

రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహసిల్దార్ గణేష్‌తో పాటు మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రవేటు డాక్యుమెంట్ రైటర్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని సింగరావుపేట గ్రామానికి చెందిన ఓ రైతు తన వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయించు కోవడానికి ఇన్‌ఛార్జి తహసిల్దార్ గణేశ్‌ను సంప్రదించాడు. ఇందుకు ఆయన రూ. 15 వేలు లంచం కావాలని డిమాండ్ చేశాడు. రాయికల్ పట్టణానికి చెందిన ప్రవేటు డాక్యుమెంట్ రైటర్ ముజాఫర్ ఇందులో మధ్యవర్తిగా వ్యవరించి రూ.10 వేలకు ఒప్పందం కుదిర్చాడు. ఈ క్రమంలో బాధిత రైతు ఎసిబిని సంప్రదించాడు. కరీంనగర్ ఎసిబి డిఎస్‌పి విజయ్‌కుమార్ తహసిల్దార్ కార్యాలయంపై మంగళవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. మధ్యవర్తిగా వ్యవహరించిన ముజాఫర్, రూ.10 వేల లంచం తీసుకుంటున్న ఇన్‌ఛార్జి తహసిల్దార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కాగా, వారిద్దర్నీ రిమాండ్‌కి తరలించినట్లు ఎసిబి డిఎస్‌పి విజయ్‌కుమార్ వెల్లడించారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం

- రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,
- మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్



**మహబూబాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):** మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు మరియు పౌరులకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఈ సమీక్షలో జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు —— విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి పారుదల, గృహ నిర్మాణం, రహదారులు, మిషన్ భగీరథ, హరితహారం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, దళిత బంధు అమలు తదితర అంశాలపై విపులంగా చర్చ జరిగింది. అధికారులకు ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర నివేదికలు సమర్పించమని సూచించడమే కాక, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంపై గట్టి చర్యలు తీసుకోవాలని సూచించబడింది. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకాలు గ్రామ స్థాయికి చేరాలంటే అధికారులు ప్రామాణికతతో పనిచేయాలి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం లక్ష్యం" పని చేయాలని అన్నారు. అనంతరం సమీక్షా సమావేశం తర్వాత మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ పనులను పరిశీలించారు. వారితో పాటు ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్ర నాయక్ , మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని పట్ల అసభ్య ప్రవర్తన..
# కీచక టీచర్‌కి దేహశుద్ధి

**వికారాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

కంప్యూటర్ శిక్షణ ఇవ్వాల్సిన ఓ కీచక టీచర్ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ పట్టణంలో నవాజ్ అనే వ్యక్తి బ్రెయిన్ ట్రీ అనే పేరుతో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ నడుపుతున్నాడు. కంప్యూటర్ నేర్చుకోవడానికి వచ్చిన ఓ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని తెలుసుకొని వచ్చిన కుటుంబ సభ్యులు మంగళవారం కంప్యూటర్ ట్రైనర్, యజమాని అయిన నవాజ్ కి దేహశుద్ధి చేసి, అనంతరం వికారాబాద్ పోలీసులకు అప్పగించారు. గతంలో కూడా నవాజ్ ఇలాంటి ఘటనలకు పాల్పడినట్లు తెలుస్తోంది.



# కాలువలు తీసి మా భూములను సాగుకు అనుగుణంగా చేయండి.



- కాలువలు తీసి మా భూములను సాగుకు అనుగుణంగా చేయండి.
- యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్.
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు.

**చిన్నకోడూర్ జూన్ 3. (ప్రజాక్షేత్రం):**

రంగనాయక సాగర్ నుండి (సి వాటర్) భూమిలో నుండి ఊరుతున్న నీరు పెద్ద కోడూరు చెరువు నుండి చిన్నకోడూర్ బ్రాహ్మణుల చెరువు నుండి అమ్మకుంట్ల నుండి ఇబ్రహీం నగర్ చెరువు వరకు మత్తడి నీరు పోయే కాలువలు పూడ్చివేతకు గురై దాదాపు 500 ఎకరాలకు సాగు లేకుండా నిర్మాణశంగా ఉండి అందులో తుంగములచి నిరుపయోగంగా ఉండడంతో గ్రామస్తులు చాలా కాలం నుండి ఏం చేయలేకపోయారు. గత కాలంలో రంగనాయక సాగర్ లేనందున ఈ భూమంతా సాగుకు యోగ్యంగా ఉండేది. ఇప్పుడు రంగనాయక సాగర్ వాటర్ రావడం చేత నీరు కింది నుండి ఊరుతూ భూమిని నిరుపయోగంగా చేసింది. కావున గ్రామస్తులు అందరూ కలిసి అట్టి పూడ్చివేతకు గురైన కాలువలను తిరిగి పునరుద్ధరణ చేయించాలని దీనికి సరైన నక్ష బాటలో గాని రైతుల నుంచి తగు భూమిని ఎంతవరకు అవసరం ఉన్నంత వరకు సేకరించి కాలువ చర్యలను చేయాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ గోపాలకృష్ణ గారిని కలవడంతో వెంటనే స్పందించి డి ఈ ఈ రాజమల్లు, ఎ ఇ ఇ శిరీష , రాజేష్ వచ్చి కాలువను పరిశీలించారు. ఇట్టి విషయాన్ని పై అధికరణ వరకు తీసుకెళ్తానని హామీ ఇస్తూ వర్షాకాలం వచ్చే ముందే కంప్లీట్ చేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్. జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు,కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రైతులు ముకుందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జీబీ లింక్‌తో తెలంగాణ జల హక్కులకు తీరని ముప్పు

మొదటిపేజీ తరువాయి

విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు ఆర్థికసాయం అందించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖకు, జల్‌శక్తి శాఖకు విన్నవించారు.

గత నెల జరిగిన భేటీల్లోనూ ప్రధానికి, ఆర్థిక మంత్రికి వివరించడంతో వారు సానుకూలత వ్యక్తం చేశారు. అయితే ఈ ప్రాజెక్టుపై పూర్తిస్థాయి వివరాలను అందజేయాలని కేంద్ర ఆర్థిక శాఖ సూచించడంతో ఆ వివరాలను సమర్పించేందుకు ఏపీ సిద్ధమైంది. అందులో భాగంగా ఈ ప్రాజెక్టుపై సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేథ్‌కు ప్రజెంటేషన్ ఇచ్చింది. ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖకు వివరించారు.

జీబీ లింక్ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు ఒనగూరే లాభ నష్టాలను వివరించారు. కానీ, ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర ముప్పు ఏర్పడనున్నది. బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా, పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించి ఏపీ ప్రాజెక్టును చేపడుతున్నదని, తద్వారా తెలంగాణ జలహక్కులకు తీరని నష్టం వాటిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. అయినప్పటికీ తెలంగాణ అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోకుండా దూకుడుగా ముందుకు సాగుతున్న ఏపీకి కేంద్రం మద్దతు ఇస్తున్నది.



# ఎర్రగడ్డ మానసిక రోగుల ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్

**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మానసిక రోగుల ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్ అయ్యింది. దీంతో 30 మందికి పైగా మానసిక రోగులు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం అస్వస్థతకు గురైన అందరికీ మెరుగైన చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి వచ్చిన వైద్యాధికారులు ఫుడ్ పాయిజన్‌పై ఆరా తీస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఫుడ్ పాయిజన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# అభ్యుదయ రైతులకు మూల విత్తనం కిట్ల పంపిణీ

**మండల వ్యవసాయ అధికారి యూ. వసంత రావు**

**సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం :**




జగదేవపూర్ ఈ వాన కాలానికి మండలంలో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన మూల విత్తనాల కిట్లను జగదేవపూర్ రైతు వేదిక నందు పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 18 రెవిన్యూ గ్రామాలకు 36 మంది రైతులకు వరి డబ్ల్యూ జి యల్ 44 (సిద్ధి) రకం 10 కేజీ ల కిట్లు, 18 మంది రైతులకు పెసర యం జి జి 385 రకం 3 కేజీ ల కిట్లను అందజేసినట్లు తెలిపారు. ఈ మూల విత్తనాలను ఒక్కో రెవెన్యూ గ్రామంలో ఎంపిక చేసిన ముగ్గురు రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో పంపిణీ చేశామన్నారు. ఈ కిట్లను తీసుకున్న రైతులు 1/2 ఎకరంలో వరి మరియు పెసర మూల విత్తనాలను పండించి వచ్చే సీజన్ కు విత్తనం లాగా ఇతర రైతులకు అమ్మినట్లయితే ఎక్కువమంది రైతులకు ఈ నాణ్యమైన విత్తనాలను అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్ సమత భాను ప్రకాష్ కృష్ణమూర్తి, కిరణ్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డల్లాస్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన

- మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన కేటీఆర్
- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- పాల్గొన మాజీ మంత్రులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సీనియర్ నాయకులు



**డల్లాస్ జూన్ 03(ప్రజాక్షేత్రం):** అమెరికాలోని డల్లాస్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ మరియు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా అమెరికా పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమెరికా లోని డల్లాస్ లో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. కేటీఆర్ మరియు మాజీ మంత్రులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అక్కడే ఉన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కుటుంబ సభ్యులు కేటీఆర్ ని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను ఎన్నారైలు ప్రత్యేకంగా సన్మానించారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారా నికి రెవెన్యూ సదస్సులు

**డిప్యూటీ తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి**

**శంకర్ పల్లి, జూన్ 03(ప్రజాక్షేత్రం):** భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించటంతో పాటు భూ సమస్యలను సత్వరం పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు శంకర్ పల్లి డిప్యూటీ తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. గోపులారం గ్రామంలో మంగళవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భూ భారతి చట్టం వల్ల భూ యజమానికి భూధార్ కార్డుతోపాటు భూనక్ష, భూ హక్కులు, భూ సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సదస్సును వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపులారం మాజీ సర్పంచ్ పొడువు శ్రీనివాస్, బిజెపి నాయకులు బయన్న, మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ తేజ, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.






## రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

- కాంగ్రెస్ తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం 2025 తో రైతులకు మేలు
- కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

**కేశంపేట జూన్ 03(ప్రజాక్షేత్రం):** రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి వివరించారు. కేశంపేట మండలం బోదునంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మాజీ జెడ్పిటిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన విరాసత్ ధ్రువపత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని ఈ సందర్భంగా ఆమె వివరించారు. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల ఆర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని వివరించారు. రెవిన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ అజాం అలీ, ఆర్ఐ నివేదిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్, కేశంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, సురేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింలు, సుందరయ్య, పర్వతాలు, పాండు, నగేష్, లింగారెడ్డి, అఖిల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు తనిఖీ

- -భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి రెవెన్యూ చట్టం
- -జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, ప్రతినిధి జూన్ 03(ప్రజాక్షేత్రం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన నూతన భూ భారతి రెవెన్యూ చట్టం - 2025 రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థానిక తహసీల్దారులు. పూర్తి స్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని సమాచారం అందించడం జరిగిందన్నారు. మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తు దారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు. సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు. వాటి ద్వారా దరఖాస్తు దారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.



అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె వీరబ్రహ్మాచారి, కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న నదస్సులను పరిశీలించారు. ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.



## షాద్ నగర్ లో ఘనంగా మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలు

**సర్కార్ దవాఖాన ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ శ్రేణులు**

**షాద్ నగర్ జూన్ 03(ప్రజాక్షేత్రం):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను షాద్ నగర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సూచన మేరకు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సర్కార్ దవాఖానా ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర వెల కట్ట లేనిది, పదేండ్ల కేసీఆర్ పాలనలో హరీష్ రావు తనదైన శైలిలో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారని, భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఎన్నో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రైతుల పాలిట దేవుడయ్యారని కొనియాడారు. ఆయన వ్యవహార శైలి, పనితీరు మేడి తరం నాయకులకు ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు లక్ష్మణ్ నాయక్, వీరేశం గుప్తా, వెంకట్రాం రెడ్డి, బచ్చలి నరసింహా, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చీపిరి రవి యాదవ్, హరికృష్ణ గౌడ్, గౌస్ జానీ, నందిగామ శ్రీనివాస్, జంగయ్య, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ వెన్నుపోటు దినం కార్యక్రమం పై మండిపడ్డ ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

**బంగారుపాళ్యం, జూన్ 03(ప్రజాక్షేత్రం):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ మీడియా సమావేశంలో వెన్నుపోటు దినం కార్యక్రమం పై మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీని స్థాపించిన శివకుమార్ ను వెన్నుపోటు పొడిచింది నువ్వు కాదా జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు మీరు వెన్నుపోటు దినం జరిపినా ఎవరు వెన్నుపోటు దారులో ప్రజలకు తెలుసునని నువ్వు వెన్నుపోటు దినం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బాబాయి గొడ్డలి పోటు, చెల్లెలికి వెన్నుపోటు ఎవరు పొడిచారో రాష్ట్రంలో ఉన్న ప్రజలకు తెలుసు కాబట్టే మీ పార్టీని ఓడించారు అని అన్నారు. ఈ వెన్నుపోటు దినం కార్యక్రమం చేయడం వల్ల బాహుబలి



సినిమాలో పశుపతి సమాధి అయినట్టు వైసిపి పార్టీ సమాధి అవుతుందని తెలియజేశారు. మీ నాన్నను ముఖ్యమంత్రి చేసిన కాంగ్రెస్ పార్టీని నువ్వు వెన్నుపోటు పొడవలేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎన్ పి ధరణి, ఐరాల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు హరిబాబు, జనార్దన్ గౌడ్, హేమచంద్ర నాయుడు, లోకనాథ నాయుడు, మోహన్ నాయుడు, ఎన్.పి రాధాకృష్ణ, భాస్కర్ నాయుడు, గిరిబాబు, రమేష్, నజీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




## లీగల్ మెట్రాలజీ వల్లనే వినియోగదారులకు రక్షణ

**నిజామాబాద్,జూన్ 03(ప్రజాక్షేత్రం):** వివిధ వ్యాపారాల్లో కిరాణా షాపుల్లో, సూపర్ మార్కెట్లో, హోటల్స్ లలో, బార్ షాపుల్లో, తూకాలల్లో మోసాలతో పాటు యం.ఆర్.పి. కన్నా ఎక్కువ వసూలు జరుగుతున్న నేపథ్యంలో లీగల్ మెట్రాలజీ శాఖ క్రీయాశీలకంగా ఉండాలని కోరుతూ మంగళవారం ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి నిజామాబాద్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారులకు విన్నవించింది. వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, భారత వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్, నిజామాబాద్ జిల్లా ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి నేత్రుత్వం లో జిల్లా అధ్యక్షులు పెందోట అనిల్, ఉపాధ్యక్షుడు వి యన్ వర్మ, కార్యదర్శులు గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్, యాటకర్ల దేవేష్ లు నిజామాబాద్ లోని లీగల్ మెట్రాలజీ నూతన కార్యాలయాన్ని సందర్శించి, అక్కడి అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. లీగల్ మెట్రాలజీ రూల్స్ 2011 ను పకడ్బందీగా అమలు చేసినట్లయితే, వినియోగదారులు నిత్య జీవితంలో మోసాలు 90% వరకు తగ్గుతాయని, వినియోగదారుల ప్రతినిధులు తెలిపారు. ఈ క్రమంలో నూతనంగా అమలులోకి వస్తున్న లీగల్ మెట్రాలజీ రూల్స్ పై వ్యాపారస్తులకు, వినియోగదారుల ప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు తేది 1462025 నుండి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అవగాహనా కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు సాంబరాజు చక్రపాణి తెలిపారు. చాంభర్ ఆఫ్ కామర్స్, వ్యవసాయ శాఖ ల సమన్వయం తో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి సదస్సులు

**వలిగొండ,జూన్ 03(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలంలోరైతుల భుసమస్యల పరిష్కరించడానికి గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వర్కట్ పిల్లి, ఎం.తుర్కపల్లి గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహించారు. వర్కట్ పల్లి సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న భూసమస్యలకు నేటి నుండి 20 వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, అనంతరం అధికారులు విచారణ చేపట్టి వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని, ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి రోజు రైతులనుండి ఎం తుర్కపల్లిలో 13 దరఖాస్తులు, వర్కట్ పల్లిలో 5 దారకాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి రెడ్డి, రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నాగేష్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ దేవతల శోభ యాత్ర

**అంగరంగ వైభవంగా బొడ్రాళ్ల ఊరేగింపు.**

**ఆత్మకూర్ జూన్ 03(ప్రజాక్షేత్రం):** ఆత్మకూరు మండలంలోని గ్రామ దేవతల శోభయాత్ర అంగరంగ వైభవంగా బొడ్రాళ్ళ విగ్రహాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది ఈ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు 3,4,5, తేదీలలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా గ్రామదేవతల పూజా కార్యక్రమాలు అభిషేకాలు ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే శ్రీశ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహాలతో పాటు కట్ట మైసమ్మ, మైసమ్మ, కర్రెమ్మ, లక్ష్మమ్మ, లింగమయ్య విగ్రహాలను బొడ్రాలు (గ్రామ నాభి) దీప స్తంభాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఉదయం నుంచి ఈ బుద్రాలకు పూజలు, నైవైద్యాలు, జలాభిషేకాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను అంగరంగ వైభవంగా వేషధారణలతో ఆటపాటలతో భాజా భజన్త్రీయుల మధ్య ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎండు గంజాయిని పట్టుకున్న పోలీసులు

**కామారెడ్డి,జూన్ 03 (ప్రజాక్షేత్రం):** రైలులో అక్రమంగా తరలిస్తున్న ఎండుగంజాయిని కామారెడ్డి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సంబల్పూర్ నుంచి నాందేడ్కు వెళ్తున్న నాగవల్లి ఎక్స్ ప్రెస్లో ఎండు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీంతో వెంటనే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు కామారెడ్డి రైల్వే స్టేషన్లో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న బ్యాగు తెరిచి చూడగా 12 కిలోల ఎండు గంజాయి ఉన్నట్టు గుర్తించారు. అనంతరం గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలు తరలిస్తే ఎన్డీపీఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్, రైల్వే ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్సై రవీంద్ర బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# నవనాథ పురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానాలు

- **గత కమిటీ సభ్యులకు సన్మానం చేసిన నూతన పాలకవర్గ కమిటీ**
- **నూతన కమిటీకి కృతజ్ఞతలు తెలిపిన గత కమిటీ పాలక వర్గం**





**ఆర్మూర్,03 జూన్ (ప్రజాక్షేత్రం):**నవనాథ పురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో లో నూతనంగా నియామకం అయినా కమిటీ సభ్యులు అందరు గత పాలక వర్గానికి మంగళవారం ఘనంగా సన్మానం చేసీ వారి సేవలను కొనియాడారు.అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంజీవ్ పార్దేమ్. కార్యదర్శి తమ్మీ వినోద్ మాట్లాడుతూ తాము చేయవలసిన పనులు సభ్యులందరికి ఉపయోగ పడే విధంగా ఉండాలని దీనికి సభ్యులందరి సహకారం కుడా ఎంతో అవ సరమని వారు అన్నారు.అర్హులైన జర్నలిస్ట్ లకు స్థలాల విషయం లో ప్రభ్యుత్వము తో సానుకూలం గా పోరాడి. సాధించుకుంటామని అలాగే నూతన కమిటీ లోకి గౌరవ అధ్యక్షులుగా అమృతాల శ్రావణ్ ను సలహాదారులుగా శిఖరి శ్రీనివాస్.బి మహేష్ లను తీసుకోవడం జరిగిందని వారి సందర్భంగా తెలిపారు . ప్రతి సభ్యులు ప్రేమ మమకారాలతో కుటుంబ సభ్యుల వాలే కలిసి మెలసి ఉండాలని వారు అన్నారు. గెలుపు ఓటములు సహజమని వారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మంచిర్యాల నరేందర్. ఉపాధ్యక్షులు గంధం చిరం జీవి,కోశాధికారి లిక్కి శ్రావణ్ సంయుక్త కార్యదర్శి పి.ముఖేష్,మాజీ ఉపాధ్యక్షులు ముద్రకోలా వినోద్ కుమార్ మాజీ కోశాధికారి గుజూరు మహిపాల్. గంగమోహన్,మనోహర్,భారడ్ గణేష్ ,కిరణ్ అరుణ్ కుమార్,సూరిబాబు,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం

- **భూభారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం**
- **అట్టహాసంగా ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు**



**నిజామాబాద్,జూన్,03 (ప్రజాక్షేత్రం):**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ప్రజల భూ సంబంధిత సమస్యలు వేగంగా పరిష్కారమవుతున్నాయని తహసీల్దార్ రమేష్ తెలిపారు. మంగళవారం ఆలూర్ మండలం లోని మిర్దపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ప్రారంభమైన ఈ సదస్సులో తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలంటే భూభారతి ద్వారా దరఖాస్తు చేయాలని సూచించారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో రాజాగౌడ్,ఆర్ ఐ అరవింద్,ఏఆర్ ఐ రేనా భాయ్,శ్రీజ,ప్రశాంత్,సర్వేయర్ రమేష్,జూనియర్ అసిస్టెంట్ సురేష్,గీత,నరేష్,సరిత, వసుందర,శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా కొత్తూరు గంగాధర్ నియామకం



**నిజామాబాద్,జూన్ 03(ప్రజాక్షేత్రం):**ఆలూర్‌కు చెందిన కొత్తూరు గంగాధర్ (గిరీష్) ను బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కసం వెంకటేశ్వర్లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కొత్తూరు గంగాధర్ మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,ఎంపీ అరివింద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# నాణ్యమైన విత్తనం రైతన్న నేస్తం

**రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ.**

**నిజామాబాద్,జూన్ 03(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం నాణ్యమైన విత్తనం రైతన్న నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం,దేగం గ్రామంలో కొద్ది మంది రైతులకు సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు. సబ్సిడీపై రైతులకు విత్తనాలను ఏవో రాంబాబు, ఏఈఓలు రమ్య,వసుధం, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దేగం ప్రమోద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దేగం ప్రమోద్, సొసైటీ వైస్ చైర్మన్,మాజీ ఎంపీటీసీ బండారు మణిదీపిక యాదగిరి,వ్యవసాయ అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**సిర్పంగి స్వామి, సిపిఎం మండల కార్యదర్శి**

**వలిగొండ,జూన్ 03(ప్రజాక్షేత్రం):**ఈ నెల 9,10,11 తేదీల్లో యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. మంగళవారం రోజున వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా స్వామి మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా నిరంతరం పనిచేస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 9,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రజా సమస్యలు పాలకుల వైఖరి పై మూడు రోజులపాటు కేంద్ర రాష్ట్ర నాయకులు ఈ క్లాసుల ద్వారా వివరిస్తారని మరోవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న తీరుపై ప్రజల్లో వ్యక్తం అవుతున్న నిరసన పై చర్చించి భవిష్యత్ పోరాటకర్తవ్యాలను రూపొందించేందుకు ఈ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎంపిక చేయబడిన 400 మంది ప్రతినిధులు ఈ క్లాసుల్లో పాల్గొంటారని ప్రజలందరూ తమ సహకారాలు అందించి క్లాసుల విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సహాయ కార్యదర్శి నాన్న చర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వంతడుపుల లో రెవెన్యూ సదస్సు



**నర్సింహులపేట జూన్ 03(ప్రజాక్షేత్రం):**

నర్సింహులపేట మండలం వంతడుపుల గ్రామంలో తహసిల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ ఆహ్వాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ భూములు కొన్న,అమ్మిన లైసెన్స్, సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారుల పాస్ పుస్తకాలలో నమోదు చేస్తామని తద్వారా భూమి గుర్తింపునకు అవకాశం కలుగుతుందని తెలిపారు. రైతులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు.

# విశాఖ జూ అభివృద్ధిపై మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధుల పర్యటన

**ఎంపీ శ్రీభరత్ ఆహ్వానం మేరకు విచ్చేసిన సింగపూర్ ప్రతినిధులు**

**విశాఖపట్నం,జూన్ 03(ప్రజాక్షేత్రం):**

సింగపూర్‌కు చెందిన మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధులు విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్‌ను సందర్శించారు. ఈ పర్యటన విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ ఆహ్వానంపై నిర్వహించబడింది. ఈ సందర్భంగా, మాండై ప్రతినిధులు జూ అభివృద్ధి, నిర్వాహణ, పర్యాటక ప్రమోషన్, మరియు వన్యప్రాణుల సంరక్షణపై లోతుగా అవగాహన కలిగి, పార్క్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ మంగమ్మ జూ ప్రస్తుత సౌకర్యాలు, ప్రాజెక్టులు, మరియు భవిష్యత్తు అవసరాలపై వివరంగా చెప్పారు. ఈ సందర్భనలో పాల్గొన్న మాండై ప్రతినిధుల వివరాలు:

- **మైక్ బార్క్లే (Mike Barclay) – CEO, Mandai Wildlife Group (మైక్ బార్క్లే – CEO, మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్)**
- **మార్క్ క్రెమెడ్స్ (Marc Cremades) – Vice President, Attractions Development (మార్క్ క్రెమెడ్స్ – వైస్ ప్రెసిడెంట్)**
- **సుభాష్ చంద్రన్ (Subash Chandran) – Zoology, Attractions Development (సుభాష్ చంద్రన్ – జూలాజీ, ఆకర్షణల అభివృద్ధి)**
- **కెరిన్ ఎన్జ్ కా యీ (Keryn Ng Kah Yee) – Senior Manager, Ecotourism, NbS & Consulting (కెరిన్ ఎన్జ్ కా యీ – సీనియర్ మేనేజర్, ఈకోటూరిజం, నేచర్ బేస్డ్ సొల్యూషన్స్ & కన్సల్టింగ్)**



పర్యాటక ఆకర్షణగా విశాఖ జూను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఎంపీ శ్రీభరత్ ఈ సందర్భంగా వివరించారు. సింగపూర్ మాండై జూ వంటి అంతర్జాతీయ ప్రమాణాల పర్యాటక కేంద్రముగా విశాఖ జూను తీర్చిదిద్దే దిశగా పలు సూచనలు చేశారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలతో విశాఖ జూ అభివృద్ధికి తోడ్పాటు కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.



# అరూరు గ్రామములో ఘనంగామాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వలిగొండ,జూన్ 03(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం,అరూరు గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అరూరు డెవలప్మెంట్ కమిటీ చైర్ పర్సన్,C N రెడ్డి,వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనక చారి,జిల్లానాయకులు తుమ్మల శ్రీనివాసు, నరసింహారెడ్డి,అరూరు గౌడ సంఘం అధ్యక్షుడు కల్లెం బాల శంకర్ గౌడ్,సింగల్ విండోడైరెక్టర్ ఆవుల స్వామి యాదవ్,మచ్చగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్. ఆవుల సత్యనారాయణ చిట్టి డ్డి దామోదర్ రెడ్డి జీనుకాల దానెయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెమేయ్య,పోలపాక చంద్రయ్య,బైకాన్ని ముత్యాలు,మర్రి అశోక్, ఓరుగంటి రామచందర్, చిట్టెడిశ్రీనివాస్ రెడ్డి,జక్కిడి జంగారెడ్డి,పెద్దిటిరంగారెడ్డి, రెబాస్ రామకృష్ణ, బోళ్లలింగస్వామి,జీను కల రమేష్,జీనుకాల ఉదేష్, జినకల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల మోదకొండమ్మ జాతరలో అనకాపల్లి ఎం.పీ

**మాడుగుల,జూన్ 03(ప్రజాక్షేత్రం):**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవం మాడుగుల మోదకొండమ్మ పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారి జాతరలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తో కలసి మంగళవారం ఆలయంలో ప్రత్యేక కుంకుమ అభిషేక కార్యక్రమం లో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ పాల్గొని పూజలు నిర్వహించారు. మండుటెండలను దృష్టిలో ఉంచుకొని ఆలయానికి వచ్చే భక్తులకు వడదెబ్బ తగలకుండా ఆలయం ముందు భాగంలో టెంట్లు మరియు భక్తులకు అవసరవయ్యే అనేక ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం భక్తులు ఇళ్లవద్ద పూజించిన ఘటాలతో ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లిస్తున్న మహిళలకు,కూటమి నాయకులకు అమ్మవారి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.







# ముఖ్యమంత్రి సభలను అడ్డుకుంటాం

**టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి**


**వలిగొండ,జూన్ 03(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేటి వరకు జూన్ రెండున రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావ వేడుకలు సందర్భంగా ఉద్యమకారులకు శుభవార్త చెప్తారని ఉద్యమకారులు ఆశించారు.కానీ ముఖ్యమంత్రి ఉద్యమకారుల ప్రస్తావన చేయకపోవడంతో టి యు.టీజేసి రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశం బషీర్బాగ్.ప్రెస్ క్లబ్లో మంగళవారం విలేకరుల సమావేశంలో సెక్రటరీ జనరల్ ప్రపులు రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకాలను గత ప్రభుత్వం మోసం చేసినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు ఆవిర్భావ వేడుకలు కూడా ఉద్యమకారుల ప్రస్తావన చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేపటి నుండే ముఖ్యమంత్రి కార్యక్రమాలను అడ్డుకుంటామని కార్యచరణ ప్రకటించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమకారుల సత్తా ఏంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ బత్తుల సోమన్న, మరో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సంగిశెట్టి క్రిస్టఫర్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి,తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమ కళాకారుల జాతీయ ప్రధాన కార్యదర్శి డోలక్, యాదగిరి,సుచరిత, అంజలి,అరుణ,లావణ్య,సుమతి తదితరులు పాల్గొన్నారు.



# వేం పురుషోత్తం రెడ్డి ద్వితీయ వర్ధంతి

**పాల్గొన్న ఎంపీ పోరిక బలరాం నాయక్**

**మహబూబాబాద్, ప్రతినిధి జూన్ 03(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సోదరుడు స్వర్గీయ వేం పురుషోత్తం రెడ్డి, ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఈరోజు స్వగ్రామం ఆర్పణపల్లి లోని వారి విగ్రహానికి మరియు వారు తండ్రి వేం చెన్న కృష్ణారెడ్డి, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మరిపెడ మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి, కొరివి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, నాయకులు బండారు వెంకన్న, మాధవ్ పెద్ది రమేష్ చందర్ రెడ్డి, రావుల మురళి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జగన్‌పై దాడి కేసు.. పోలీసుల దెబ్బలకు నేటికీ అన్నం తినలేని పరిస్థితిలో బాధితులు..!

- ప్రభుత్వం మారాక కూడా తప్పుడు కేసు ను కొట్టివేయకుండా నేటికి తిప్పుతున్నారు
- ఇవాళ్టి వరకు ఆ కేసు లో ఎటువంటి పురోగతి లేదు
- వాళ్లపై ఏ రకమైన థర్డ్ డిగ్రీ ప్రయోగించారు వింటే గుండె తరుక్కుపోతుంది
- సతీష్ కుటుంబ బాధితులను పరామర్శించిన రిటైర్డ్ ఐపీఎస్ వెంకటేశ్వరరావు

**ప్రజాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్:**

జగన్మోహన్ రెడ్డిపై దాడి ఘటన కేసులో నిందితుడు సతీష్ కుటుంబ బాధితులను రిటైర్డ్ ఐపీఎస్ వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడు. మనుషుల్ని వాళ్ళ జీవితాల్ని తొక్కుకుంటూ రాజకీయాలు చేసే జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు వైఖరికి సతీష్ పై పెట్టిన కేసు ఒక తార్కాణమని ఎద్దేవా చేశారు. పేద వడ్డెర కులస్తుడైన సతీష్ పై అక్రమ కేసు బనాయించి అతని జీవితాన్ని, కుటుంబాన్ని నాశనం చేశారన్నారు. గజమాల వేసినప్పుడు తగిలిన దెబ్బను అప్పటికప్పుడు రాయి దాడిగా చిత్రీకరించి రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకున్నారన్నారు. బలహీనుడు

కాబట్టి సతీష్‌ను బలి చేశారని, 45 రోజులు సతీష్ ను జైలులో పెట్టారని చెప్పారు.

ప్రభుత్వం మారాక కూడా తప్పుడు కేసును కొట్టివేయకుండా నేటికి తిప్పుతున్నారని రిటైర్డ్ ఐపీఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇవాళ్టి వరకు ఆ కేసులో ఎటువంటి పురోగతి లేదన్నారు. వాళ్లపై ఏ రకమైన థర్డ్ డిగ్రీ ప్రయోగించారు వింటే గుండె తరుక్కుపోతుందన్నారు. సతీష్ తో పాటుగా, దుర్గారావును సైతం ఇబ్బందులు పెట్టారని చెప్పారు. రూ. 2 లక్షలు డబ్బులు ఇస్తామని, టీడీపీ వాళ్ళే దాడి చేయించారని ఒప్పుకో మంటూ మభ్యపెట్టినట్లు ఆరోపించారు. పోలీసులు కొట్టిన దెబ్బలకు, నేటికి అన్నం తినలేని పరిస్థితిలో బాధితులు



ఉన్నారన్నారు. ఇంత దుర్మార్గం చేసిన పోలీసులపై ఎందుకు చర్య తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇటువంటి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసు లో బాధితులను బలి చేసిన బాధ్యులపై ప్రభుత్వం, సీపీ, డీజీపీ చర్యలు తీసుకోవాలన్నారు.



## శర్మిష్ట పనోలికి బిగ్ షాక్.. బెయిల్ తిరస్కరించిన హైకోర్టు

- శర్మిష్ఠ పనోలీ మధ్యంతర బెయిల్‌ను నిరాకరించిన కోల్‌కతా హైకోర్టు..
- శర్మిష్ఠ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టిన ఉన్నతస్థాయి న్యాయస్థానం..
- 14 రోజుల పాటు శర్మిష్ఠ పనోలీని జ్యుడీషియల్ కస్టడీకి అనుమతించిన హైకోర్టు..

**ప్రజాక్షేత్రం, జాతీయం:**

పూణేకు చెందిన న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలీకు కోల్‌కతా హైకోర్టులో బిగ్ షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆమె చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. ఆపరేషన్ సింధూర్‌పై సినీ ప్రముఖులు మౌనం వహించడంపై శర్మిష్ఠ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానం తీవ్రంగా తప్పుపట్టింది. స్వేచ్ఛగా మాట్లాడడం అంటే ఇదేనా అని ప్రశ్నించింది.

అయితే, వాక్ స్వాతంత్ర్యం సంపూర్ణం కాదు.. మతపరమైన వ్యాఖ్యలతో ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేందుకు ఈ హక్కు వీలు కల్పించలేదని గుర్తు పెట్టుకోవాలని కోల్‌కతా హైకోర్టు సూచించింది. శర్మిష్ఠకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. ఒక వర్గం ప్రజల మనోభావాలను దెబ్బ తీసేలా ఆమె వ్యాఖ్యానించారు. వాక్ స్వాతంత్ర్యం ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. కానీ, ఇతరులను బాధ పెట్టేలా మాట్లాడటం దాని అర్థం కాదు అని పేర్కొనింది. మన దేశం వైవిధ్యభరితమైంది.. అనేక కులాల, మతాల ప్రజలు ఇక్కడ కలిసి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపింది. అలాంటప్పుడు మనం ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని కోల్‌కతా హైకోర్టు వెల్లడించింది.

కాగా, శర్మిష్ఠ పనోలీకి మధ్యంతర బెయిల్ మంజూరుకు నిరాకరించిన న్యాయస్థానం.. 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. అయితే, ఉగ్రవాదులు పహల్గాంలో పురుషులపై జరిపిన మారణ హోమం తర్వాత ఇండియన్ ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్‌పై కొందరు బాలీవుడ్ ప్రముఖుల సైలెంట్ గా ఉండటాన్ని ప్రశ్నిస్తూ మే 14వ తేదీన శర్మిష్ఠ సోషల్ మీడియా వేదికగా చేసిన వీడియో పోస్ట్ తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఆమె పోస్టుపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత తన పోస్టులు, రీల్స్ తొలగించిన తర్వాత ఆమె క్షమాపణలు కూడా చెప్పుకొచ్చింది. అనంతరం శర్మిష్ఠను కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు.

## గోవులను రక్షించండి

**ప్రజాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్:**

రాష్ట్రంలో గోవులకు రక్షణ కరువైందని, గోరక్ష చట్టాలు ఉన్నప్పటికీ వాటిని సరైన రీతిలో అమలు చేయడంలేదని విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి వినతిపత్రం అందజేశారు. గోవులు సుభిక్షంగా ఉంటే గ్రామాలు కళకళలాడతాయని, పాడి పరిశ్రమ అభివృద్ధి సాధిస్తుందని విశ్వహిందూ పరిషత్ నాయకులు గవర్నర్‌కు వివరించారు. గోరక్షణ కోసం చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా అవి నామమాత్రంగానే ఉన్నాయని వివరించారు. ఇదిలా ఉండగా, వేములవాడ దేవాలయ గోశాలలో నిత్యం కోడెదూడలు మరణిస్తున్నాయని వీహెచ్‌పీ నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. గోరక్షణకు సంబంధించిన అంశాలపై గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు వీహెచ్‌పీ నాయకులు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఆర్‌ఎస్ఎస్ నాయకులు ఆకుతోట రామారావు, వీహెచ్‌పీ రాష్ట్ర నాయకులు రామరాజు, యాదగిరిరావు, డాక్టర్ రామ్ సింగ్, రమేశ్, పగుడాకుల బాల స్వామి ఉన్నారు.

## లోకేష్‌తో జగన్ పది నిమిషాలు డిబేట్‌లో కూర్చోగలరా..?

- కల్తీ మద్యాన్ని అందించి ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం నిజం కాదా?
- గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది
- శవ రాజకీయాలు, డైవర్షన్ పాలిటిక్స్ వైసీపీ కి వెన్నతో పెట్టిన విద్య
- జగన్‌పై విరుచుకుపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్

**ప్రజాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్:**

వైసీపీ నేతలకు వైసీపీ పార్టీ మొదటి వర్ధంతి శుభాకాంక్షలు అంటూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. జగన్ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. జగన్ బ్రతుకే వెన్నుపోటుతో ప్రారంభించారన్నారు. కొండా సురేఖను జగన్ పట్టించుకోలేదని.. వెన్నుపోటుదారుడుగా ప్రత్యేక స్థానం జగన్ కే సొంతం అని విమర్శించారు.. చెల్లిని, తల్లిని అధికారంలోకి రాగానే బయటకు గెంటేయడం వెన్నుపోటు కాదా? అని ప్రశ్నించారు. బుడమేరు ఏంటనేది కూడా తెలీకుండా అపహాస్యం పాలయ్యారని.. వైసీపీ బ్యానర్ వివాదంపై రామచంద్రాపురంలో కంప్లైంట్ ఇచ్చామన్నారు. సెక్షన్ 505, 504 ల గురించి తెలీదా... బ్యానర్ వెంటనే తీయకపోతే.. శిక్షకు గురౌతారని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ పథకాలు తీసేసి బడుగు బలహీన వర్గాల వెన్నుపోటుదారుడు జగన్ కాదా? కల్తీ మద్యాన్ని అందించి ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం నిజం కాదా? అని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని.. శవ రాజకీయాలు, డైవర్షన్ పాలిటిక్స్ వైసీపీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆరోపించారు. లోకేష్ తో పది నిమిషాలు జగన్ డిబేట్ లో కూర్చోగలరా? డిబేట్ లో జగన్ కు ఉన్న నాలెడ్జ్ ఎంతో తేలిపోతుందన్నారు. విజయసాయి రెడ్డి వైసీపీ నుంచి వచ్చి అప్రూవర్ గా మారరని.. వైసీపీ ఇంఛార్జ్‌లు, కార్యకర్తలకు అనవసరపు బ్యానర్లు పెట్టి శిక్షల పాలవ్వద్దని విన్నవించారు. భిక్షగాడి అవతారం ఎత్తి బాబ్బాబు అని అడుక్కుంటున్నారని.. జగన్ మానసిక స్థితి బాగోలేదన్నారు.. తుని రైలు ఘటనపై గత ప్రభుత్వ హయాంలో కులాల మధ్య కుంపటి పెట్టారని ఆరోపించారు.






## మీ హయాంలో.. మాస్క్ అడిగినందుకు డాక్టర్‌ను నడిరోడ్డుపై దాడి చేసి చంపారు..

- గంజాయి అమ్మడం, ఆడపిల్లలను వేధించడం నేరం కాదన్నట్లు మాట్లాడారు
- ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలంటే జగన్ కి కోపం
- గతంలో మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టారన్నారు
- ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యులు, నక్కా ఆనంద్ బాబు వ్యాఖ్యలు

**ప్రజాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్:**

గంజాయి వ్యాపారులు, డ్రగ్ డీలర్లు, బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తే బాగుంటుందేమో అని పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు. గంజాయి అమ్మడం, ఆడపిల్లలను వేధించడం నేరం కాదన్నట్లుగా జగన్ మాటలు ఉన్నాయన్నారు. తాజాగా జగన్ వ్యాఖ్యలపై స్పందించారు. గతంలో మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టారన్నారు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలంటే జగన్ కి కోపం రోజురోజుకూ పెరిగిపోతోందని ఆరోపించారు. ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డికి విపరీతమైన అసహ్యం కలుగుతోందని విమర్శించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి రౌడీ షీటర్లు, చైన్ స్నాచర్లు, బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి వ్యాపారులకు మద్దతు ఇవ్వడం ఏమిటి? సభ్య సమాజం ఏమనుకుంటుందనే కనీస ఆలోచన జగన్‌కు లేదని మండిపడ్డారు. సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నాడు? అని ప్రశ్నించారు.

జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదని.. ప్రజాసేవకు పనికిరాడని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. "గంజాయి, డ్రగ్ వ్యాపారులు, బ్లేడ్ బ్యాచ్‌లకు గౌరవ అధ్యక్షుడిగా జగన్‌ను నియమిస్తే సరిపోతుంది. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగింది. జగన్ సహచరులు, అనుచరులు, బంధువులు, మిత్రులు రాష్ట్రాన్ని దోచేశారు. కొందరు జైళ్లకు వెళ్తున్నారు. ఈ నేరాలకు సంబంధించిన ఆధారాలు అన్ని తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయి. తన పాలనలో జరిగిన నేరాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ చౌకబారు ఎత్తుగడలు వేస్తున్నారు. పోలీసులపై హత్యాయత్నం చేస్తే వారిని సమర్థించారు. తెనాలిలో పోలీసులు వల్ల పెద్ద నేరం జరిగినట్లు మాట్లాడి, రౌడీలను పొగడడం జగన్‌కు సంస్కారం లేని తనాన్ని చూపిస్తుంది. గంజాయి విక్రయం, ఆడపిల్లల వేధింపు నేరాలు కాదన్నట్లు ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. చీరాలలో కిరణ్ కుమార్ అనే వ్యక్తిని మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపారు. డాక్టర్ సుధాకర్‌ను మాస్క్ అడిగినందుకు నడిరోడ్డుపై దాడి చేసి చంపారు. గురజాలకు చెందిన దోమతోటి విక్రమ్‌ను హైదరాబాద్ నుంచి పిలిపించి వైసీపీ గూండాలు హత్య చేశారు. డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజుని పోలీసులు కిరాతకంగా వేధించారు. ఇసుక దందా గురించి ప్రశ్నించిన వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌లో శిరోముండనం చేసి అవమానించారు. ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేశారు, కేసు పట్టించుకోలేదు. ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడం, ఆడపిల్లల రక్షణ, గంజాయి నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అయితే, జగన్ ఈ ప్రయత్నాలను అడ్డుకుంటున్నారు. గతంలో మతాల మధ్య, ఇప్పుడు కులాల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నారు. విజయసాయి రెడ్డి వంటి పాత ముద్దాయిలు పక్కకు వెళ్లిపోయారు, కొత్త వారిని చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే కుట్రలు, కుయుక్తులతో ప్రజలను మభ్యపెడుతున్నారు." అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

### కేసులును నేను వెనకేసుకురావడం లేదు..
# కానీ, మీరే జడ్జిమెంట్ ఇస్తారా...?

- గుంటూరు జిల్లా తెనాలిలో వైఎస్ జగన్ పర్యటన..
- ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మాజీ సీఎం..

**ప్రజాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్:**

కేసులును నేను వెనకేసుకురావడం లేదు.. కానీ, మీరే జడ్జిమెంట్ ఇవ్వకూడదు అని పోలీసులు, ప్రభుత్వానికి సూచించారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. గుంటూరు జిల్లా తెలానిలో పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న రాకేష్, జాన్ విక్టర్, బాబూలాల్ ను పరామర్శించిన తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన.. కోర్టులో హాజరుపర్చే ముందు హాస్పిటల్ కు ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చింది.. గాయాలు చూపిస్తే డాక్టర్లు నోట్ చెయ్యలేదు? అని ప్రశ్నించారు.. మెడికో లీగల్ కేసు అవుతుందని ఇలా చేశారా..? పోలీసులు డాక్టర్ ను బెదిరించి ఉండాలి.. ఈ వీడియో రికార్డు చేసింది కూడా పోలీసులే.. మంచివారైన పోలీసులు ఈ వీడియో రిలీజ్ చేశారు.. చట్టాన్ని అపహాస్యం చేసింది పోలీసులే.. పోలీసులు చేసిన పనిని సమర్ధించుకునేందుకు వీరిపై సంఘవిద్రోహులుగా ప్రచారం చేశారు.. జరిగిన ఘటన దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు.. వ్యక్తిత్వ హననం చేస్తూ తప్పును ఒప్పుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు వైఎస్ జగన్.. రాకేష్ పాలిటెక్నిక్ చదివాడు. వీరి కుటుంబం చదువుకున్నవారు.. పబ్లిక్ షేమింగ్ చెయ్యడం కరెక్టేనా? వీళ్లు తెనాలి వాళ్లుకాదు.. మంగళగిరి వారు.. పోలీసులు చెబుతున్నవన్నీ అబద్ధాలే అని అర్థం అవుతుందన్నారు.. వీరిపై ఉన్న కేసులు పెద్దవి కాదనేగా.. కరిముల్లా అలియాస్ బాబూలాల్ పై ఎటువంటి కేసులు లేవన్నారు. రాకేష్‌కు పోలీసులు కొట్టడంతో కాలికి గాయమయ్యింది. కాలిలో రాడ్డు ఉందని చెబితే అదే కాలిపై పోలీసులు కాళ్లుపెట్టి నడిరోడ్డుపై కొట్టారు.. దాచేపల్లిలో హరికృష్ణపై తప్పుడు కేసుపెట్టి సీఐ క్వార్టర్ లో పడేశారు.. తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన చేసి అతనిని కాపాడుకున్నారు.. రాజమండ్రిలో పులి సాగర్ అనే సోషల్ మీడియా యాక్టివిస్ట్ ను పోలీసులు అర్దనగ్నంగా చిత్రహింసలు పెట్టారు.. మీరు పోలీసులా... రాక్షసులా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణవేణి, సుధారాణిలను మహిళలు అనికూడా నెలల తరబడి పోలీస్ స్టేషన్లచుట్టూ తిప్పారు.. మొట్టమొదటిసారిగా చూస్తున్నాం... పోలీసులను కలెక్షన్ ఏజెంట్లుగా వాడుకుంటున్నారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.. ఎమ్మెల్యేలకోసం మామూళ్లు వసూలు చేస్తున్నారు.. ప్రతి గ్రామంలో బెల్టుషాపులు కనిపిస్తున్నాయి.. అన్నింట్లో వాటాలు చంద్రబాబు, లోకేష్ లకు వెళ్తున్నాయి.. పోలీసులను వాడుకుని రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు.. కేసులును నేను వెనకేసుకురావడం లేదు.. కానీ మీరే జడ్జిమెంట్ ఇవ్వకూడదు.. కోర్టులు తీర్పు ఇచ్చే వరకూ చూడాలి.. పోలీసులకు శిక్షించే అధికారం



ఎవరిచ్చారు? అని నిలదీశారు.. పోయిన యువకుల కుటుంబాల పరువు ఎవరు ఇస్తారని అడుగుతున్నా విక్టర్ తండ్రి మాజీ రిపోర్టర్.. మాజీ రిపోర్టర్ కొడుకు పరిస్థితి ఇది అని ఆవేదన వ్యక్తం చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

## సీఎం చంద్రబాబుకు కాపులు అంటే ఎందుకంత కోపం..?

- కొట్టివేసిన కేసులు తిరగతోడాలని చూడటం దుర్మార్గం..
- కాపు ప్రజానీకంతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం..
- ఇది అరాచకమైన కార్యక్రమమని గుర్తు చేస్తున్నాం..
- వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలు

**ప్రజాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్:**

2014 - 19 మధ్య కాలంలో జరిగిన తుని రైలు దగ్ధం కేసులో కాపు నేత ముద్రగడ పద్మనాధం సహా మరో 40 మందిపై అప్పట్లో కేసు నమోదైందని.. ఆ తర్వాత సరైన సాక్ష్యాలు లేకపోవటంతో కోర్టు కొట్టివేసిందని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు.. అప్పటి ఘటనపై తాజాగా ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లాలనుకుందని చెప్పారు.. సీఎం చంద్రబాబుకు కాపులు అంటే ఎందుకంత కోపం..? అని ప్రశ్నించారు. కాపులను బీసీల్లోకి చేరుస్తామని మ్యానిఫెస్టోలో పెట్టిన చంద్రబాబు.. ఇప్పుడు ఈ అంశంపై పట్టించుకోవడం లేదన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలను ముద్రగడ పద్మనాభం నిరసనలకు ఆందోళన చేపట్టారని.. తునిలో భారీ బహిరంగ సభ జరిగిందన్నారు.. సభ తర్వాత రైల్వే ట్రాక్ పై రత్నాచల్ ఎక్స్ ప్రెస్ తగులబడిందని వెల్లడించారు. రైలును కాపులే తగులబెట్టారని అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు..

ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులపై కేసులు పెట్టి వేధించారని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.. అప్పట్లో తాను, దాసరి నారాయణరావు, చిరంజీవి, బొత్స వంటి కాపు నేతలు హైదరాబాద్ లో సమావేశమయ్యామన్నారు.. వంగవీటి రంగాను కోల్పోయినట్లు ముద్రగడను కోల్పోకూడదని గట్టిగా తీర్మానించుకున్నట్లు తెలిపారు.. చంద్రబాబు ముద్రగడపై కక్ష్య కట్టి కేసులు పెట్టారని.. నిరసన కార్యక్రమాలపై పెద్ద ఎత్తున కేసులు పెట్టారన్నారు.. జగన్ సీఎం అయిన తర్వాత కాపు ఉద్యమకారుల మీద పెట్టిన కేసులు మొత్తం తీసివేయించారని చెప్పారు.. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆ కేసుపై



అప్పీలు చేయాలని జీవో ఇచ్చినట్లు తెలిపారు.

కొట్టివేసిన కేసులు తిరగతోడాలని చూడటం దుర్మార్గమని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. "కాపు ప్రజానీకంతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం.. ఇది అరాచకమైన కార్యక్రమమని గుర్తు చేస్తున్నాం.. చంద్రబాబు, హోంమంత్రికి తెలియకుండా ఆ అప్పీలు ఆపివేస్తూ జీవో ఇచ్చారా.. అలా వచ్చి ఉంటే వాళ్ళంత అసమర్థులు మరొకరు ఉండరు.. ఎందుకు సంతకం పెట్టారు.. ఎందుకు వద్దన్నారు.. చంద్రబాబు బయటకు వచ్చి పొరపాటు జరిగిందని ఒప్పుకోవాలి.. మేము 2వ తేదీ ఇచ్చిన జీవో పొరపాటున వచ్చింది.. కళ్ళు మూసుకున్నామని చెప్పాలి.. తనది డేగ కన్ను అని చెప్పుకునే చంద్రబాబు.. మీకు ఇది కనిపించలేదా.. కాపు సమాజానికి సమాధానం చెప్పాలని చంద్రబాబును కోరుతున్నా.. చంద్రబాబు సమాధానం చెప్పకుంటే మా కార్యాచరణ రూపొందిస్తాం.. నీ ప్రభుత్వంలో జీవో ఎలా వచ్చిందో మీకే తెలియదా.. ఎలా వచ్చిందో ఎంక్వైరీ చేసే పరిస్థితికి దిగజారిపోయారా.. ఇవన్నీ డ్రామాలు.. లీకులు ఇచ్చి తూచ్ అనాలని చూస్తున్నారు.. అందరూ దొంగలు.. అన్నీ నాటకాలు.. వైసీపీ కాపులపై తీసేసిన కేసులు మళ్లీ పెట్టాలని చూస్తున్నారా.. ఇవాళ టీడీపీలో ఉన్న చాలామంది కాపులు తుని సభకు వచ్చారు.. కాపులను బీసీల్లో చేర్చటం మా సెంటిమెంట్.. ఏ పార్టీలో ఉన్నా కాపులందరితో మాట్లాడతాం.. చంద్రబాబు ఏమైనా చేస్తాడు.. కొట్టేసిన కేసులు మళ్లీ తిరగతోడతాడు.. అడ్డు అదుపు లేని అరాచక పాలన చేస్తుంది.. ట్రిపుల్ ఆర్ వ్యాఖ్యలని పెద్దగా సీరియస్ గా పట్టించుకోవాల్సిన అవసరం లేదు.." అని ఆయన వ్యాఖ్యానించారు.

# 18 ఏళ్ల నిరీక్షణకు తెర..

# ఐపీఎల్ 2025 విజేతగా ఆర్సీబి..!



## ఐపీఎల్ 2025 విజేతగా ఆర్సీబీ.. ఫైనల్ లో పంజాబ్ కింగ్స్ పై ఆర్సీబీ పరుగులతో విజయం. మొదటిసారి ఛాంపియన్ గా నిలిచిన ఆర్సీబీ

**హైదరాబాద్ జూన్ 03(ప్రజాక్షేత్రం):**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ ఛాంపియన్ గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిలిచింది. చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన... ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్ లో అనూహ్యంగా గెలిచి తొలిసారి ఛాంపియన్ గా నిలిచింది RCB. రెండు జట్లు కూడా చివరి వరకు ఆచి తూచి ఆడాయి. కానీ చివరకు... మ్యాచ్ మొత్తం వన్ సైడ్ అయిపోయింది. ఫైనల్ మ్యాచ్ కేవలం 6 పరుగులు తేడాతో విజయం సాధించింది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు. పంజాబ్ ఆటగాడు శశాంక్ సింగ్.. చివరి వరకు ఒంటరి పోరాటం చేశాడు. 30 పంతులు 61 పరుగులు చేసి దుమ్ములేపాడు. అయినప్పటికీ పంజాబ్ కింగ్స్... ఓడిపోయింది. 191 పరుగుల లక్ష్యాన్ని చేదించే క్రమంలో... 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 184 పరుగులు మాత్రమే చేసింది పంజాబ్ కింగ్స్. దీంతో.. ఛాంపియన్ గా RCB నిలిచింది.

**తేలిపోయిన పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో... ఫైనల్ మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారని చెప్పవచ్చు. గత మ్యాచ్లలో... ఫాస్ట్ గా ఆడిన పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లు... ఫైనల్ మ్యాచ్ అనేసరికి కాస్త ఒత్తిడిలోకి వెళ్లిపోయారు. ప్రియాంష్ ఆర్య 24 పరుగులు చేయగా, ప్రభు సిమ్రాన్ సింగ్ 22 బంతులు ఆడి కేవలం 26 పరుగులు మాత్రమే చేశాడు. అటు సర్పంచ్ సాబ్ శ్రేయస్ అయ్యర్ ఒకే ఒక్క పరుగు చేసి దారుణంగా విఫలమయ్యాడు. అటు ఇంగ్లాండ్ ఆటగాడు జోష్ ఇంగ్లీష్ మరోసారి రాణించే ప్రయత్నం చేయగా... అతనికి మంచి సపోర్ట్ దొరకలేదు. శశాంక్ సింగ్ ఒంటరి పోరాటం మాత్రం అందరిని ఆకట్టుకుంది.

**అదరగొట్టిన బెంగళూరు బ్యాటర్లు**

ఫైనల్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లు పెద్ద ఇన్నింగ్స్ లో ఆడకపోయినా... చివరి వరకు ఆడి 190 పరుగులు అయితే చేయగలిగారు. పంజాబ్ బౌలర్లు చాలా కఠినంగా బౌలింగ్ వేసినప్పటికీ... నిర్ణీత 20 ఓవర్స్ లో... తొమ్మిది వికెట్లు నష్టపోయి 170 పరుగులు చేసింది రాయల్ చాలెంజెస్ బెంగళూరు. ఇందులో విరాట్ కోహ్లీ 35 బంతుల్లో 43 పరుగులు చేశాడు. 122 స్ట్రైక్ రేటుతో మూడు బౌండరీలు సాధించాడు. అలాగే మయాంక్ అగర్వాల్ 24 పరుగులు చేయగా... పిల్ సాల్ట్ 16 పరుగులకు అవుట్ అయ్యాడు. రజత్ పటిదార్ 26 పరుగులు చేశాడు. లివింగ్ స్టోన్ 25 పరుగులు చేయగా జితేష్ శర్మ 24 పరుగులు చేసి రాణించాడు.

**ఐపీఎల్ 2025 ప్రైజ్ మనీ ఎంత అంటే ?**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో విజేతకు ప్రైజ్ మనీ భారీగా దక్కనుంది. ఏకంగా 20 కోట్లు... గెలిచిన జట్టుకు దక్కనున్నాయి. ఇక ఫైనల్ మ్యాచ్లో ఓడిపోయిన జట్టు 12.5 కోట్లు దక్కించుకోనుంది. అయితే ఇక్కడ విషయం ఏంటంటే... ఐపీఎల్ ప్రైజ్ మనీ 20 కోట్లు అయితే... రిషబ్ పంత్ ఐపీఎల్ ప్రైజ్ 27 కోట్లు కావడం గమనార్హం.















## చెన్నైలో కిరణ్ అబ్బవరం లవ్ స్టోరీ..

టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం తన తదుపరి సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. రవి నంబూరి దర్శకత్వంలో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా ఒక కాలేజ్ లవ్ స్టోరీగా రూపొందుతోంది. ఈ సినిమాకు 'చెన్నై లవ్ స్టోరీ' అనే ఆసక్తికర టైటిల్‌ను చిత్ర బృందం సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం సరసన గౌరి ప్రియా హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాకి 'చెన్నై లవ్ స్టోరీ' టైటిల్ పెట్టారు. ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా ఈ గ్లింప్స్‌ను ఆవిష్కరించారు. ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ ఈ సినిమాకి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్‌లో కిరణ్ అబ్బవరం మరియు శ్రీ గౌరీ ప్రియల మధ్య ఆకర్షణీయమైన కెమిస్ట్రీ, అలాగే మణిశర్మ సంగీతం ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సినిమాకి 'బేబీ' దర్శకుడు సాయి రాజేశ్ కథ అందించారు. అలాగే ఎస్.కె.ఎన్‌తో కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

## 'హీరోయిన్లు అంటే ఆట బొమ్మలా..'

తెలుగు సినీ ప్రియులకు హీరోయిన్ నిత్యా మీనన్ సుపరిచితమే. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి, తన అభినయంతో, అందంతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ మలయాళీ ముద్దుగుమ్మ తాజాగా ఓ సినిమా వేడుకలో జరిగిన సంఘటనతో వార్తల్లో నిలిచింది. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిత్యా మీనన్ స్పందించి, నెటిజన్లకు లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేలా కామెంట్స్ చేసింది.ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో నిత్యా మీనన్ హాజరైంది. అక్కడ ఓ అభిమాని ఆమెతో షేక్‌హ్యాండ్ చేయడానికి ప్రయత్నించాడు. అయితే నిత్యా మాత్రం అతనికి నమస్కారం చేసి, షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి నిరాకరించింది. కానీ ఆ తర్వాత డయాస్‌పైకి వెళ్లిన నిత్యా, అక్కడున్న ఓ హీరోకు హగ్ ఇచ్చేసింది. ఈ ఘటనను ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో, నెటిజన్లు నిత్యాను ఓ రేంజ్‌లో ట్రోల్ చేశారు. ఆమె తీరును "పొగరు"గా, అహంకారం"గా విమర్శించారు.ఈ వివాదంపై నిత్యా మీనన్ స్పందించింది. సినిమా హీరోయిన్ల పట్ల సమాజంలోని కొందరి దృక్పథాన్ని ఎండగడుతూ ఆమె ఫైర్ అయ్యింది. "సినిమా హీరోయిన్లను, సగటు మహిళల్లా చూడడం చాలామంది మగాళ్లకు తెలీదు. హీరోయిన్లంటే ఈజీగా టచ్ చేయొచ్చని అనుకుంటారు. సాధారణ మహిళలను ఎందుకు షేక్‌హ్యాండ్ అడగరు? మమ్మల్నే ఎందుకు అడుగుతారు? ఈజీగా ముట్టుకోడానికి మీకు హీరోయిన్లే మైనా ఆట బొమ్మలా? ఎవ్వరి ఇబ్బందులు వారికి ఉంటాయి" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది.



## నన్నెవరూ ఆపలేరు

తమిళ స్టార్ హీరో ధనుష్, టాలీవుడ్ కింగ్ నాగార్జున కలిసి నటించిన సినిమా 'కుబేర'. నిన్న ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో ధనుష్ ఇచ్చిన పవర్‌ఫుల్ స్పీచ్ ఇచ్చారు. ధనుష్ తనపై నెగెటివ్ ప్రచారాలను చేస్తున్న వారికీ గట్టి కౌంటర్ ఇచ్చారు. "మీరు నా గురించి ఎన్ని నెగెటివ్ క్యాంపెయిన్‌లు నడిపినా, రిలీజ్ ముందు నన్ను ఏమీ ఆపలేరు. నాకు నా అభిమానులు ఉన్నారు" అని ధనుష్ అన్నారు. నా అభిమానులు 23 సంవత్సరాలుగా నాతో ఉన్నారు. మీరు నా గురించి తప్పుడు పుకార్లు వ్యాప్తి చేసి నన్ను నాశనం చేయడానికి ప్రయత్నించవచ్చని మీరు అనుకుంటే, దానికంటే పెద్ద మూర్ఖత్వం మరొకటి లేదు. మీరు ఒక ఇటుకను కూడా కదపలేరు అని ధనుష్ గట్టి కౌంటర్ ఇచ్చారు. సంతోషం అనేది మనలోనే ఉంటుంది. దాన్ని బయట వెతుక్కోవద్దు.. మన సంతోషానికి మించినది ఏదీ లేదు అని ధనుష్ తన స్పీచ్‌లో పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో ధనుష్ 'కుబేర' సినిమాపై పూర్తి నమ్మకం ఉంది అన్నారు. శేఖర్ కమ్ముల ఒక ప్యూర్ సోల్. 'కుబేర'పై నాకు 2000% నమ్మకం ఉంది అని ఆయన దర్శకుడిపై ప్రశంసలు కురిపించారు. ఈ ఈవెంట్‌లో మరో హైలైట్ ఏమిటంటే.. ధనుష్ మాజీ భార్య ఐశ్వర్య రజనీకాంత్ రావడం. ఇటీవల వారి కుమారుడు యాత్ర స్కూల్ సర్టిఫికెట్ సెరిమనీలో కలిసి కనిపించిన ఈ జంట.. మరోసారి 'కుబేర' ఈవెంట్‌లో ఒకే వేదికపై కనిపించడం అభిమానులకు సర్‌ప్రైజ్‌గా నిలిచింది. ఈ సినిమా జూన్ 20న తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ధనుష్ ఇచ్చిన ఈ కౌంటర్ తమిళంలో ఒక స్టార్ కి అని సినీ వర్గాల్లో టాక్ నడుస్తుంది.







## కమల్‌కు సపోర్ట్ చేసిన కన్నడ హీరోయిన్

తమిళ సినీ దిగ్గజం కమల్ హాసన్ ఇటీవల చెన్నైలో జరిగిన 'థగ్ లైఫ్' సినిమా ఆడియో విడుదల కార్యక్రమంలో కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. "కన్నడ భాష తమిళం నుంచి పుట్టింది" అని కమల్ హాసన్ అన్నారు. ఈ వ్యాఖ్యలు కన్నడిగులలో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ వివాదం మరింత ముదిరిన నేపథ్యంలో కన్నడ హీరోయిన్ రమ్య సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ క్రమంలో రమ్య కమల్ హాసన్‌కు మద్దతుగా నిలిచారు. ఆమె సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ.. కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం భాషలు ద్రావిడ భాషల కుటుంబంలో భాగమని, ఈ భాషల మధ్య సారూప్యతలు ఉండవచ్చని అన్నారు. "ఏ భాష మరొక భాష కంటే గొప్పది కాదు. చాలా మంది సంస్కృతం అన్ని భాషలకు తల్లి అని భావిస్తారు, కానీ అది తప్పు. సంస్కృతం ఇండోఆర్యన్ భాష, ఇండోఆర్యన్లు ఇక్కడికి వలస రావడానికి చాలా కాలం ముందే ద్రావిడ భాషలు ఇక్కడ ఉన్నాయి" అని రమ్య పేర్కొన్నారు. కమల్ కు మద్దతు ఇచ్చినందుకు హీరోయిన్ రమ్యను సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారు. రమ్య తన సోషల్ మీడియా వేదికగా ట్రోలర్స్ కు గట్టి కౌంటర్ ఇచ్చింది. తాజాగా రమ్య 'గాడిదలకు ఎక్కువ విలువ ఇవ్వకూడదు' అని పోస్ట్ పెట్టింది. "మీ విలువైన సమయాన్ని వృథా చేయడానికి అత్యంత చెత్త మార్గం ఏమిటంటే, సత్యం లేదా వాస్తవం పట్ల ఏమాత్రం శ్రద్ధ చూపని మూర్ఖుడు, ఉన్మాదితో వాదించడం. అర్థంలేని వాదనల్లో పాల్గొనకండి'' అని తెలిపారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330